శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళ్ళుర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

నూకల కుటుంబానికి పరామర్శ

మరిపెడ : ఇటీవల మృతిచెందిన నూకల శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులను హైదరాబాద్‌లోని వారి నివాసంలో శనివారం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శించారు. రెడ్యా వెంట గ్రం థాలయ సంస్థ మాజీ చైర్మన్ నవీన్‌రావు, అచ్యుతరావు, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, రాంబాబు, తేజావత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉమారెడ్డి

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

కొత్తగూడ, మార్చి 15 : పల్లెల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని వరంగల్ ప్రాంతీయ పరిశోధనా స్థానం, సహాయ పరిశోధన సంచాలకుడు డాక్టర్ ఉమారెడ్డి అన్నారు. కృషి విజ్ఞాన కేం ద్రం, మల్యాల మహబూబాబాద్ ఆధ్వర్యంలో గిరిజన ఉప ప్రణాళిక పథకం కింద కొత్తగూడ రైతువేదికలో శనివారం రైతు సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమారెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రకృతి, సేంద్రియ విధానంలో వ్యవసాయం చేసి మానవ, నేల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. తద్వారా భూమి సారవంతం పెరుగుతుందని చెప్పారు. 25 నుంచి 30 సంవత్సరాల నుంచి ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు ఖమ్మం జిల్లాకు చెందిన రమేశ్, షేక్‌రహీం, తొర్రూర్‌కు చెందిన అశోక్ అనుభవాలను రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే సమన్వయకర్త డాక్టర్ ఎస్ మాలతి, ఉద్యాన శాస్త్రవేత్త రాంబాబు, వ్యవసాయ శాఖ సహ సంచాలకుడు శ్రీనివాస్‌రావు, వ్యవసాయ అధికారి రాజు, ఉద్యాన అధికారి శాంతి ప్రియదర్శిని, పశువైద్యాధికారి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణాధికారులు సీహెచ్ రాజు, మునిప్రసాద్, వినోద్, అరవింద్ పాల్గొన్నారు.

ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించాలి

మరిపెడ, మార్చి 15 : ప్రారంభ దశలోనే కుష్టు వ్యాధిని గుర్తించి ఎండీటీ చికిత్స చేయించుకుంటే అంగవైకల్యానికి దారితీయదని డాక్టర్ రవి అన్నారు. శనివారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమంపై ఆశలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ.. 6 నుంచి 12నెలల చికిత్సతో వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, కృష్ణ, సుదర్శన్, లక్ష్మికుమారి, పద్మ , పల్లె దవాఖాన సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ఆడిట్

తొర్రూరు, మార్చి 15 : తొర్రూరు మండలంలోని గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై ఈజీఎస్ ఆడిట్ బృందం తనిఖీలు చేపడుతున్నది. శనివారం మడిపల్లి గ్రామంలో ఆడిట్ బృందం పర్యటించి, జరిగిన పనులను పరిశీలించింది. తనిఖీల అనంతరం నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు ఆడిట్ బృందం పేర్కొన్నది.

రాష్ట్రంలో నియంతృత్వ పాలన

- **సమస్యలపై మాట్లాడితే గొంతు నొక్కుతున్నది..**
- **మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న**
- **మహబూబాబాద్ పట్టణం అంబేద్కర్ సెంటర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

మానుకోట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం బీఆర్‌ఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, మార్చి 15 : రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతున్నదని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్షాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుకు నిరసనగా శనివారం పట్టణంలోని నెహ్రూసెంటర్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలు, రైతు సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడితే, తప్పుగా వక్రీకరించి సస్పెండ్ చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తున్నదని, సమస్యలపై మాట్లాడే హక్కును హరించి వేస్తున్నదన్నారు. కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అవేమీ పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాల్లో తాగు, సాగు నీరు అందక ప్రజలు అవస్థలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్‌ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తేళ్ల శ్రీను, లూనావత్ అశోక్ నాయక్, నాయిని రంజిత్‌కుమార్, జేరిపోతుల వెంకన్న, మార్నేని రఘు, అంగోత్ కిషన్, సలీం, నీలేశ్, యూసుఫ్, నవీన్, దాము, రామచంద్రు, ఖాదర్‌బాబా, వెంకన్న పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనలో కాంగ్రెస్ విఫలం

- **వందపడకల ఆసుపత్రిని తొర్రూరు పట్టణంలో నిర్మించాలి..**
- **రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు**

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్

తొర్రూరు, మార్చి 15 : పేద, మధ్య తరగతి ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని తొర్రూరు సమస్యల పరిష్కార కమిటీ ఆరోపించింది. శనివారం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో అన్ని పార్టీల నాయకులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ.. ప్రధానంగా వంద పడకల దవాఖానను ప్రజలకు అందుబాటులో ఉండేలా నిర్మించాలని డిమాండ్ చేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. పట్టణంలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా నిర్మించిన డ్రైనేజీ వరకు సీసీ రోడ్డు వేయించాలని కోరారు. తొర్రూరులో సబ్‌ట్రెజరీ, సబ్ రిజిస్ట్రార్, ఇరిగేషన్, ఫైర్ స్టేషన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, అంతర్గత రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం వీటిని పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పోరాట కమిటీ హెచ్చరించింది. పలువురు బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాలు పూర్తిగా ఆలస్యానికి గురయ్యాయని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జాప్యం జరుగుతున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీరెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు,మయూరి వెంకన్న, ప్రమోద్, ఉపేందర్, వెంకన్న పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యలపై ప్రభుత్వానికి పట్టింపులేదు

మాదిగలను మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య

మహబూబాబాద్ రూరల్, మార్చి 15 : తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపులేదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య, గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. శనివారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అనేక సభలు, సమావేశాల్లో మాదిగ జాతి వల్లే తాను అభివృద్ధి చెందానని, రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి రుణపడి ఉంటానని మాట్లాడారని, అధికారం చేపట్టగానే మాదిగ జాతిని విస్మరించినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు వెల్లడించగానే దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం జరిగిందన్నారు. వర్గీకరణ పూర్తయిన తర్వాతనే ఉద్యోగాల నియామకం చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు నియామకాలు చేపడుతూ మాదిగలకు తీవ్ర ద్రోహం చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఎంతోమంది మాదిగలకు ఉద్యోగాలు రాకుండా రేవంత్‌రెడ్డి కుట్ర లు చేసిండని, తమ హక్కులను సాధించే వరకు ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పాషా, రమేశ్, వినోద్, వెంకన్న, రవి, భిక్షపతి, కిరణ్, నారాయణ, సమ్మక్క, కల్యాణి, సలీం పాల్గొన్నారు.

కురవి : సీరోలులో ఏఐ కంప్యూటర్ కోర్సు ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్, డీఈవో

తొర్రూరు: ఏఐ విద్యను ప్రారంభిస్తున్న మండల విద్యాధికారి బుచ్చయ్య

ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ప్రారంభం

కురవి, మార్చి 15 : సీరోలు మండల కేంద్రంతోపాటు చింతపల్లి, కొత్తూరు(సీ) గ్రామాల ప్రాథమిక పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కంప్యూటర్ కోర్సులను జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన పెంచడంతోపాటు, కృత్రిమ మేధను వివరించడం జరుగుతుందన్నారు. ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కి ప్రాధాన్యం పెరుగుతున్నదని చెప్పారు. అందులో భాగంగానే విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో ఏఐ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించి జిల్లాకు పేరుతేవాలని సూచించారు. కార్యక్రమంలో క్వాలిటీ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, జీసీడీవో విజయకుమారి, డీఎస్‌వో అప్పారావు, ఎంఈవో లచ్చిరాం, స్కూల్‌కాంప్లెక్స్ హెచ్‌ఎంలు శంకర్‌నాయక్, అరుణ, సీరోలు జడ్పీహైస్కూల్ హెచ్‌ఎం బంగారి, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు వెంకన్న, రామలింగం పాల్గొన్నారు.

అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో ..

తొర్రూరు, మార్చి 15 : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత విద్యాభ్యాసాన్ని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి బుచ్చయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బుచ్చయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, వెనకబడిన విద్యార్థుల కోసం సాంకేతిక ఆధారిత విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఏపీసీ చైర్‌పర్సన్ లక్ష్మి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం శ్రీనుబాబు, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

మచ్చర్ల పాఠశాలలో ఏఐ క్లాసులు ప్రారంభిస్తున్న డీఈవో

మచ్చర్ల ప్రభుత్వ పాఠశాలలో..

గూడూరు : మండలంలోని మచ్చర్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) తరగతులను డీఈవో రవీందర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ప్రభుత్వం చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా మచ్చర్ల ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచం ఏఐతో అనుసంధానమవుతున్నందున చిన్నతనం నుంచే విద్యార్థులకు నేర్పించాలన్నారు.కార్యక్రమంలో ఏఎంవో అజాద్ చంద్రశేఖర్, ఎంఈవో రవికుమార్, హెచ్‌ఎం మంగీలాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం : విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతోపాటు కృత్రిమ మేధస్సు పరిజ్ఞానాన్ని పెంపొందించాలని మండల విద్యాశాఖ అధికారి యాదగిరి అన్నారు. మండలంలోని ఇంటికన్నె ప్రాథమిక పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్‌లో మనుషులతో సంబంధం లేకుండా కృత్రిమ మేధపైనే ఆధారప డి ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎడ్ల సంపత్ రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం శారదాబాయి పాల్గొన్నారు.

ఇంటి యజమానికి ఇసుక కూపన్లు ఇవ్వాలి

ఇసుక రవాణాపై నిషేధం ఎత్తేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

నెల్లికుదురు, మార్చి 15 : ఇల్లు నిర్మించుకునే కుటుంబ యజమానికి ఇసుక కూపన్లు ఇవ్వాలని, ఇసుకప నిషేధాన్ని ఎత్తేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో శనివారం నిరసన వ్యక్తం చేసి, తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇసుక దందాను అరికట్టేందుకు ప్రభుత్వం పూర్తిగా రవాణాను నిలిపివేయడంతో సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి ఇల్లు నిర్మించుకునే వాళ్లకు నిబంధనల మేరకు ఇసుక కూపన్లు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ మండల నాయకుడు పెరుమాండ్ల బాబు గౌడ్, తోట నర్స య్య, బాణాల యాకయ్య, పుల్లయ్య, మంగ్యా, మారెపాక వెంకన్న, భూక్యా భిక్షపతి, తోట యాకయ్య, గణపురం ఎల్లయ్య, బత్తిని వెంకన్న, లక్యా, సక్రు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బీ రమేశ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మార్చి 2024 నుంచి నేటి వరకు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్, జీపీఎఫ్ చెల్లింపులు రాలేదన్నారు. బిల్లులు చెల్లించాలని హైకోర్టును ఆశ్రయించడం చాలా దురదృష్టకరమన్నారు. గృహనిర్మాణం, ఆరోగ్యం కోసం దాచుకున్న జడ్పీ జీపీఎఫ్ లోన్‌కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు పైసా కూడా విడుదల చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సైదులు, పద్మావతి, నవీన్, రాజు పాల్గొన్నారు.

21 నుంచి రైతు కూలీ సంఘం మహాసభలు

మహబూబాబాద్ రూరల్: మహారాష్ట్ర నాందేడ్‌లో 21 నుంచి 23 వరకు నిర్వహించే అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకుడు భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన పట్టణంలో జాతీయ మహాసభల పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న రైతులను నిర్బంధాలకు గురి చేస్తున్నదన్నారు. యాసంగి సీజన్‌లో సాగునీరు లేక అనేక చోట్ల పంటలు ఎండుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, భాస్కర్, పాపారావు, మల్లయ్య పాల్గొన్నారు.

అపరిచితులతో ఫోన్‌కాల్స్ మాట్లాడొద్దు

మహబూబాబాద్ రూరల్ : అపరిచితులతో ఫోన్, వాట్సాప్ కాల్స్ మాట్లాడొద్దని షీ టీం ఎస్సై ఆనందం అన్నారు. శనివారం పట్టణంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాలపై అవగాహన కలిగిఉండాలన్నారు. ఫోన్‌లో వచ్చే తెలియని లింకులను టచ్ చేయొద్దని, మహిళలు ఆపద సమయాల్లో షీ టీం నంబరును సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శైలజ, షీ టీం సిబ్బంది పార్వతి, రమేశ్, భరోసా సిబ్బంది జయశ్రీ పాల్గొన్నారు.

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 15 : పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎక్కడా మాస్ కాపీయింగ్ అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని సెంటర్లలో తాగునీరు, మరుగుదొడ్ల వంటి సదుపాయాలు సిద్ధం చేయాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ వాహనంలో మాత్రమే పరీక్ష పేపర్లు తీసుకురావాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేశామని, 9492585375 నంబర్‌లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్‌రెడ్డి, డీపీవో హరిప్రసాద్, మున్సిపల్, పోస్టల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సాగునీరు అందించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 15 : రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరును అందించాలని అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం రైతులకు సాగునీటిని సరఫరా చేయాలన్నారు. సాగునీరు విషయంలో కొన్నిచోట్ల రైతుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని, అలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికాని విజయనిర్మల, ఇరిగేషన్ ఎస్‌ఈ నరసింహారావు, మండల స్థాయి వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా డబ్బులు చెల్లించాలి

కేసముద్రం : కార్మికుల ప్రమాద బీమా డబ్బులు చెల్లించాలని ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు వేముల వీరేశ్ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు కార్మికులతో కలిసి ఆయన అంబేద్కర్ సెంటర్‌లో ప్ల కార్డులు ప్రదర్శించారు. కార్మికులకు బోర్డు ద్వారా పరికరాలు అందించాలని, రూ.10లక్షల వరకు రుణ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంచ వెంకన్న, బొల్లోజు రామ్మోహనాచారి, ధరావత్ రమేశ్ పాల్గొన్నారు.

మిర్చి క్వింటాకు రూ. 25వేలు ఇవ్వాలి

డోర్నకల్, మార్చి 15 : మిర్చి క్వింటాకు రూ.25వేల మద్దతు ధర ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం డోర్నకల్ పట్టణంలోని అశోక్ భవన్‌లో సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. మిర్చి పంటకు ప్రభుత్వం బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యాసంగి వరి పొలాలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయాలైన సీపీఎం సీనియర్ నాయకుడు జేవీఆర్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టి వెంకన్న, మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు అశోక్, వెంకట్రాములు, సైదులు, రవి పాల్గొన్నారు.

12 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

కురవి, మార్చి 15 : గిరిజన లంబాడాలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేశ్‌నాయక్ అన్నారు. శనివారం సీరోలు మండలం రేకులతండా గ్రామంలో ఆయన మండల అధ్యక్షుడు జైల్‌సింగ్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 29న మానుకోటలో నిర్వహించనున్న ఎల్‌హెచ్‌పీఎస్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేజావత్ మల్సూర్ నాయక్, ప్రసాద్‌నాయక్, నెహ్రూ నాయక్, సామానాయక్, విజయ్ నాయక్, తేజావత్ సోనియా పాల్గొన్నారు.

రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

తొర్రూరు : రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు తమ్మెర విశ్వేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నెల్లూరు నాగేశ్వరరావు అన్నారు. శనివారం తొర్రూరు మండల మహాసభను ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఆవరణలో బొమ్మెర ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా, వారుముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకిచ్చిన హామీలను అమ లు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. మహాసభలో మం డల నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అజ్మీరా వీరన్న, ప్రధా న కార్యదర్శిగా కోటగిరి ఏకాంతం, కోశాధికారిగా కిరణ్‌ను ఎన్నుకున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

తొర్రూరు, మార్చి 15 : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై ఎస్పీ సుధీర్‌రామనాథ్ కేకన్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు షీ టీం ఎస్సై ఆనందం తెలిపారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, వాట్సాప్ కాల్స్‌కు స్పందించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి, పాఠశాల ప్రత్యేకాధికారి శైలజ, శివకుమార్, ఫాణి, శ్రీకాంత్, షీ టీం సిబ్బంది పార్వతి, రమేశ్ పాల్గొన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

మహబూబాబాద్ రూరల్, మార్చి 15 : ఉరేసుకొని ఒకరు మృతిచెందిన ఘటన పట్టణంలో జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. పట్టణంలోని రామచంద్రాపురం కాలనీకి చెందిన వేల్పుల వీరయ్య (63) పంచాయతీరాజ్ శాఖలో అటెండర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. రిటైర్‌మెంట్ డబ్బుల లెక్కచెప్పకపోవడంతో తరచూ ఇంట్లో గొడవలు జరిగేవి. దీంతో మనస్తాపానికి గురైన వీరయ్య శుక్రవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లి పట్టణంలోని ఓ లాడ్జ్‌లో ఉన్నారు. అర్ధరాత్రి ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యులు లాడ్జి వద్దకు వెళ్లి పోలీసులకు సమాచారం ఇచ్చానే. అతడికి భార్య లచ్చమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

PLOT FOR SALE



★ జనగామ కలెక్టరేట్‌కు & కొత్త విమానాశ్రయం, Textile Parkకు అతి చేరువలో DTCP/ RERA approved Layoutతో గజం కేవలం 5,499/-కి పొందండి with all Developmenting. Contact: 7780324073.
NT-330714

శ్రీ లక్ష్మిప్రసన్న రియల్ ఎస్టేట్స్

★ రామన్నపేట: G+2, 3 బెడ్‌రూమ్స్, 2 సింగిల్ పోర్షన్స్, 2 సింగిల్ బెడ్ రూమ్స్, 204 గజాలు, 80 లక్షలు, G+1, 30 Lakhs, G+2, 2, 20, Co, G+1, 1.50 C 204, 65 Lakhs, 73.18 Lakhs, G+1, 84.45 Lakhs. Cell: 8096104080, 9292104080
NTW-000

WANTED

★ Wanted Female Marketing Executives for a Reputed Pvt. Ltd Company. Salary : 12,000/- to 20,000/-, Quli: Inter/Degree, Age: 24 to 30. Cont: 7660009009, 7036229903
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565